


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 18, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# కేసీఆర్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదు

- ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించాలని డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**అక్షర విజేత,న్యూ ఢిల్లీ :**

ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచాణను వేగవంతం చేశామని, త్వరలోనే నిజాలన్నీ బయటకు వస్తాయని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేసులో విషయంలో తాను అనవసర హడావుడి చేయబోనని అంటూ కానీ, కేంద్రం ఈ విషయంలో తలదూర్చుతూ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ ఇవాళ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై ఇప్పటి వరకు

## బనకచర్లను ఆపేందుకు ఎందాకైనా పోరాడుతాం..

- సీఎం రేవంత్ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం
- ఇరిగేషన్‌పై రేవంత్‌కు అవగాహన లేదు
- గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**అక్షర విజేత,సిరిసిల్ల**

గోదావరి జలాలపై కేంద్రంలోని బీజేపీ వైఖరి చెప్పాలని, బనకచర్లపై పోరాటానికి ఎందాకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నీళ్లను తీసుకుపోతామంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఏపీతో చర్చల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉపసహరించుకోవాలని, ఒకవేళ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణలో కోవర్టు పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు.

## రిజినల్ రింగ్ లైన్ ఏర్పాటు చేయండి
# రైల్వే మంత్రికి రేవంత్ వినతి



**అక్షర విజేత, న్యూ ఢిల్లీ :**

తెలంగాణలో రిజినల్ రింగ్ లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు కేంద్ర మంత్రిని కలిశారు.. తెలంగాణలోని పలు రైల్వే ప్రాజెక్ట్‌ల గురించిన ఆయనతో చర్చించా రు.. పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్ట్ లను ప్రస్తావిస్తూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాల ని కోరారు.. ఐటీకి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. దీనిపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పదించారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నా రు.. కాగా, రేవంత్ నేటి సాయంత్రం హైదరాబాద్ కు తిరిగి రానున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- కుల, మత, రాజకీయాల కతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- అర్హులందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం.
- సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు.
- సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి.



**అక్షర విజేత సత్తుపల్లి:**

మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితితో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూచాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళు తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని, ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్



**అక్షర విజేత, హైదరాబాద్:**

అసెంబ్లీ సమావేశాల మొదటి రోజునే ఛత్తీస్‌గఢ్ స్పీకర్ 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేశారు. అసెంబ్లీ ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ సిఎం భూపేశ్ బఘేల్ సహా 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ రమణ్‌సింగ్ గురువారం ప్రకటించారు. వారిని సభ నుండి బయటకు వెళ్లాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్ వర్షాకాల సమావేశాలు జులై 17 నుండి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులను తగినంతగా సరఫరా చేయడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. చర్చ సమయంలో స్పీకర్ సభను రెండు సార్లు వాయిదా వేశారు.



# చరిత్రలో అపర భగీరధుడుగా నిలిచిన తుమ్మల నాగేశ్వరరావు

- ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి!
- 75 కోట్ల తో కృష్ణా గోదావరి జలాల అనుసంధానం.!
- 75 కోట్లతో లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు.!
- రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు.!
- 145 కిలో మీటర్లు ప్రవహించి ఖమ్మం జిల్లా చేరుకున్న గోదావరి.!
- ఎన్నెస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి.!
- వైరా రిజర్వాయర్ కు 1500 క్యూసెక్కుల గోదావరి జలాలు..!
- సంబరాలు చేసుకుంటున్న ఖమ్మం జిల్లా రైతాంగం....!
- మంత్రి తుమ్మల కు రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతాంగం....!

# బనకచర్లను ఆపేందుకు ఎందాకైనా పోరాడుతాం..

**బీజేపీ వైఖరి చెప్పాలి**

గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సమావేశం పెట్టించింది, కమిటీ వేసేది చంద్రబాబేనని, తెలంగాణకు మళ్లీ ద్రోహం చేసేందుకు పెద్ద కుట్రే జరుగుతోందని కామెంట్ చేశారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్లపై పోరాటానికి ఎక్కడి వరకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల వాటాలు తేలాకే ఏ ప్రాజెక్ట్ చేపట్టాలని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఇరిగేషన్ గురించి తెలియదని.. ఆయనకు తెలిసింది రియల్‌ఎస్టేట్, బ్లాక్ మెయిల్ దందాలేనని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాయలసీమకు కూడా ప్రయోజనం కలగాలనే ఆకాంక్షించారని.. చంద్రబాబులా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కుట్రలు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు.

**మాకూ ఒక రోజు వస్తుంది ు పోలీసులకు కేటీఆర్ హెచ్చరిక**

మకూ ఒక రోజు వస్తుందని, పోలీసులకుబ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హెచర్చించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఎ బీఆర్ఎస్ సోషల్‌మీడియా యాక్టివిస్ట్ దుర్గం శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. ఎవరూ అధికారంలో శాశ్వతంగా ఉండరని.. తమకూ ఒక రోజు వస్తుందని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఆయన హెచ్చరించారు. కొణతం దిలీప్ చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ ఈ మేరకు కేటీఆర్ స్పందించారు.

**భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు**

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఉద్దేశించి అన్నారు. అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని ట్వీట్ చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. దీనిపై పోరాడుతూనే ఉంటామని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో 30మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్

ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తుతూ .. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే ఉమేష్ పటేల్ రాష్ట్రంలో డీఏపీ డిమాండ్, సరఫరా గురించి ప్రశ్నించారు. ఎరువుల కొరత ఉందా అని అడిగారు. ఈ ప్రశ్నకు రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి రాంవిచార్ నేతమ్ సమాధానమిస్తూ.. 2025 ఖరీఫ్ పంట సీజన్‌లో కేంద్రం రాష్ట్రం కోసం 3,10,000 మెట్రిక్ టన్నుల డిఎపిని కేటాయించిందని అన్నారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నుండి జూన్ వరకు 2,19,100 మెట్రిక్ టన్నుల సరఫరా చేయాలని ప్రణాళికను జారీ చేసిందని, దీనికి వ్యతిరేకంగా జూన్ 30 వరకు 1,08,155 టన్నుల సరఫరా జరిగిందని అన్నారు. గత సీజన్ (2024-25 రబీ)పొదుపు స్టాక్ 40,746 మెట్రిక్ టన్నులతో సహా మొత్తం 1,48,900 మెట్రిక్ టన్నులు నిల్వ చేయబడిందని అన్నారు. దీంతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో జూన్ 30 వరకు జారీ చేసిన సరఫరా ప్రణాళికకు వ్యతిరేకంగా డిఎపి సరఫరాలో కొతర ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతుల కోసం ప్రత్యామ్నాయ ఫాస్ఫేటిక్ ఎరువులను నిల్వ చేస్తున్నామని, వారిని వినియోగించాలని ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. అయితే మొత్తం డిమాండ్‌లో ఇప్పటివరకు 50శాతం కూడా సరఫరా కాలేదని పటేల్ మండపడ్డారు. సహకార సంఘాలకు, ప్రైవేట్ రంగానికి కేటాయించిన డిఎపి వివరాల గురించి ప్ర శ్నించారు.జులై 20 వరకు మొత్తం 18,885 మెట్రిక్ టన్నుల ఎరువులు తిరిగి రాష్ట్రానికి సరఫరా అవుతాయని, గురువారం దానిలో 718 మెట్రిక్ టన్నులు (కాంగ్రెస్ ఎమ్మెల్యే పటేల్ నియోజకవర్గం ) కర్సియా చేరుకుంటాయని అన్నారు. మొత్తం డీఏపీలో 64శాతం సహకార రంగానికి, మిగిలిన 36శాతం ప్రైవేట్ రంగానికి ఇచ్చామని అన్నారు. రాష్ట్రంలో డీఏపీ కొరత ఉందనేది నిజమేనని, ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని బీజేపీ మంత్రి బుకాయించారు. అందుకే నానో డీఏపీ ఎరువులను ప్రోత్సహిస్తున్నామని చెప్పుకొచ్చారు.అయితే ఎరువులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్నాయని, సహకార సంఘాల్లో కొరతను ఆసరాగా చేసుకుని దుకాణాదారులు బ్లాక్ మార్కెటింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువులు అందించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభలో నినాదాలు చేపట్టారు. వెల్‌లోకి దూసుకువెళ్లారు. దీంతో స్పీకర్ 30మంది ఎమ్మెల్యేలపై ఒక రోజు పాటు సస్పెన్షన్ విధించారు.90మంది సభ్యులు గల ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుల బలం 35గా ఉంది.

# సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ**
**అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్**

**అక్షర విజేత, హైదరాబాద్:**

సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు.

'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్ ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు%ౌ% దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించటంపై ఛైర్మన్ %డ% ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు.వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు. అలాగే ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.





# కేసీఆర్ కుటుంబాన్ని వదిలే ప్రసక్తే లేదు

కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.. తాము అధికారంలోకి వచ్చాకే అరెస్టులు చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్ కుటుంబాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కాపాడేందుకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని.. అందుకే కాళేశ్వరంతో పాటు ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ వారి చెప్పుచేతల్లోనే ఉన్నాయి కాబట్టి పని సులువు అవుతుందనే భావనలో కిషన్ రెడ్డి ఉన్నారేమోనని కామెంట్ చేశారు.

**లోకేష్‌తో కేటీఆర్ భేటి వెనుక**

కాగా, నారా లోకేశ్‌ను కేటీఆర్ రహస్యంగా కలిశారని.. అర్ధరాత్రి పూట డిన్నర్ మీట్ పెట్టడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఇక కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లి కవితే ఒప్పుకోవడం లేదని పేర్కొన్నారు. కొడుకు కేటీఆర్‌కు కేసీఆర్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదాను ఇవ్వడం లేదని.. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో లేక స్లీపింగ్ ప్రెసిండెంటో తనకు తెలియదని సెటైర్లు వేశారు. ముందు ఆయన కుటుంబం అంతా ఒక తాటిపైకి రావాలని, ఆ తరువాత రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించాలని హితవు పలికారు. తనకు ఎవరితో ఎలాంటి శతృత్వాలు.. వైరుధ్యాలు లేవని.. కేసీఆర్ కేవలం తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని రేవంత్ అన్నారు.

**సమస్యల పరిష్కారానికి ఫామ్ హౌస్ కా..**

రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ఢిల్లీకి కాకపోతే.. ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పదే పదే సీఎం ఢిల్లీకి వెళ్తున్నాడని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న కామెంట్స్‌పై ఆయన ఫైర్ అయ్యారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తున్నాయన్నారు. బనకచర్ల పై జలశక్తి సమావేశంలో ఏం జరిగిందో కేంద్రమే చెప్పిందని తెలిపారు. దీనిపై మాట్లాడేందుకు ఏమీ లేదన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత





కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా, రైస్ మిల్లుల నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు మహిళల ద్వారానే చేపడుతున్నట్లు, ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులు, నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల మహిళా కమిటీలచే చేపడుతున్నట్లు అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం కల్పిస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ,ద్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగు లోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

డ్వాక్రా మహిళలకు సోలార్ యూనిట్, ఆర్.టి.సి. అద్దె బస్సులు, స్త్రీ టీ లు, షీరాక్స్ సెంటర్లు ఇచ్చినట్లు, త్వరలో రైస్ మిల్లులు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంకనూ మహిళా సంఘాల్లో నమోదు కాని వారుంటే వెంటనే కావాలన్నారు. ప్రభుత్వం 15-19 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యా%శీ%గులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,జిల్లాలో ఆర్టీసీ బస్సులు, మహిళా మార్ట్, డెయిరీ షెడ్డులు, చాలా యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇదంతా మహిళల పొడుపుతోనే సాధ్యమైందని అన్నారు. ఒక మహిళను చదివిస్తే ఒక కుటుంబం, తరం బాగు పడుతుందని, అదే ఒక పురుషుణ్ణి చదివిస్తే, అతను మాత్రమే బాగుపడతాడని అన్నారు. ఒక మహిళ చేతిలో డబ్బు అందితే, అది అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడు మహిళలు ఇన్వెస్టర్ స్థాయికి వెళ్లారని, కుటుంబాలు బాగుపడాలని, పిల్లలు బాగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అశ్విని మాట్లాడుతూ, తాను డబల్ బెడ్ రూమ్ కు అన్ని అర్హతలు కల్గివున్నానని, గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు జాబితా లో మొదటగా తన పేరు వచ్చిన, తుది జాబితాలో తన పేరు ఉండేది కాదని అన్నారు. ఎవ్వరిని అడిగిన సమాధానం ఉండేది కాదని, స్వంత ఇల్లు లేక, కిరాయి ఇంట్లో, కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాగానే, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, బేస్మెంట్ లెవల్ నిర్మాణం పూర్తి కాగానే, మొదటి విడత డబ్బులు పడ్డాయని, చాలా సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.

మరో లబ్దిదారు మర్లపాడు గ్రామం నుండి కుమారి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లో వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘ సభ్యులకు భీమా, ప్రమాద భీమా కల్పించిందని తెలిపారు. ఇంతకుముందు తన దగ్గర ఏమీ లేవని, ఇప్పుడు ఇద్దరమ్మాయిలను బాగా చదివించి, పెళ్లిళ్లు చేసినట్లు, అమ్మాయిని అమెరికా పంపినట్లు సంతోషంగా తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని 4819 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 68 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 45 మంది సభ్యులకు గాను రూ. 46.87 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద ఇద్దరు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 20 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లను ఆపేందుకు ఎందాకైనా పోరాడుతాం

**సీఎం రేవంత్ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం**
**ఇరిగేషన్‌పై రేవంత్‌కు అవగాహన లేదు**
**గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలి**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**అక్షర విజేత, హైదరాబాద్:**

గోదావరి జలాలపై కేంద్రంలోని బీజేపీ వైఖరి చెప్పాలని, బనకచర్లపై పోరాటానికి ఎందాకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నీళ్లను తీసుకుపోతామంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఏపీతో చర్చల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉపసహరించుకోవాలని, ఒకవేళ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చిరించారు. తెలంగాణలో కోవర్టు పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు.

**బీజేపీ వైఖరి చెప్పాలి**

గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సమావేశం పెట్టించింది, కమిటీ వేసేది చంద్రబాబేనని, తెలంగాణకు మళ్లీ ద్రోహం చేసేందుకు పెద్ద కుట్రే జరుగుతోందని కామెంట్ చేశారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్లపై పోరాటానికి ఎక్కడి వరకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల వాటాలు తేలాకే ఏ ప్రాజెక్ట్ చేపట్టాలని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఇరిగేషన్ గురించి తెలియదని.. ఆయనకు తెలిసింది రియల్‌ఎస్టేట్, బ్లాక్ మెయిల్ దందాలేనని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాయలసీమకు కూడా ప్రయోజనం కలగాలనే ఆకాంక్షించారని.. చంద్రబాబులా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కుట్రలు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు.

మాకూ ఒక రోజు వస్తుంది పోలీసులకు కేటీఆర్ హెచ్చరికమకూ ఒక రోజు వస్తుందని, పోలీసులకుబ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హెచర్చించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఎ బీఆర్ఎస్ సోషల్‌మీడియా యాక్టివిస్ట్ దుర్గం శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. ఎవరూ అధికారంలో శాశ్వతంగా ఉండరని.. తమకూ ఒక రోజు వస్తుందని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఆయన హెచ్చరించారు. కొణతం దిలీప్ చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ ఈ మేరకు కేటీఆర్ స్పందించారు.భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారురాష్ట్రంలో



జరుగుతున్న పరిణామాలు, భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఉద్దేశించి అన్నారు. అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని ట్వీట్ చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. దీనిపై పోరాడుతూనే ఉంటామని తెలిపారు.

## నాచారం డివిజన్ అభివృద్ధికి భారీగా నిధుల మంజూరు

-రూ.30లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులు
మందుమూల పరమేశ్వర్ రెడ్డి..



**అక్షర విజేత ఉప్పల్ నాచారం:**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని నాచారం డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. నాచారం డివిజన్‌లోని కార్తికేయ నగర్ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన పరమేశ్వర్‌రెడ్డి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు.నాచారం డివిజన్‌లోని శుభంక్లాసిక్ అపార్టుమెంట్,కార్తికేయ నగర్ లో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు అయ్యాయి. కార్తికేయ నగర్ కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, అందచేశారు.ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి ,ఎల్ వీ రావు ,రిత్విక్ శర్మ ,దివ్య కాంచన ,శామ్ సుందర్,వీర రెడ్డి,ఎల్విప్రసాద్,శాస్త్రి ,కనకయ్య ,శరత్ ,ప్రమిత్,కిషోర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

మృతురాలి కుటుంబానికి మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.గురువారం మర్పల్లి మండల పరిధిలోని కల్కొడ గ్రామానికి చెందిన బంగారి లక్మమ్మ ఆకస్మికంగా మరణించారు.ఇట్టి విషయం కల్కొడ మాజీ ఎంపీటీసీ శ్రీవిద్య వెంకటేష్ ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000 రూపాయల ఆర్థిక సహాయం పంపడంతో కొల్కొడ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ విడుదల కోసం ఏబీవీపీ ధర్నా - విద్యార్థుల అరెస్ట్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

సికింద్రాబాద్ ప్యారడైజ్ ప్రాంతంలోని పీజీ కళాశాల వద్ద పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని గురువారం డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు కలాశాల వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌ల పేరిట ప్రభుత్వం వద్ద నిలిచిపోయిన ?8,300 కోట్లు తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కళాశాల బయటకు విద్యార్థులు బయలుదేరే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని, హాస్టల్ వసతులు, కళాశాల మౌలిక సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. అవసరమైతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఏబీవీపీ నాయకుడు బాలు స్పష్టం చేశారు.




# టిజిఓస్ ఉద్యోగుల బోనాల కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లాలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో గల శ్రీశ్రీశ్రీ వనదుర్గ దేవి ఆలయంలో ఆనవాయితీగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నబోనాలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరై అమ్మవారికి బోనం సమర్పించారు. గురువారం టిజిఓస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పూజాకార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి బోనాలు పూజా అర్చన ఆలయ పూజారి సిపికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలలో ఆనవాయితీగా వస్తున్న బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలియజేశారు. బోనాలు అనేవి మన తెలంగాణ సాంస్కృతికి , సాంప్రదా యానికి నిదర్శనమని , మనం అమ్మవారికి పెట్టేటటువంటి నైవేద్యం ఎంతో పవిత్రతతో కలిగినదని, అమ్మవారు మన ప్రజలందరినీ ఆశీర్వదించాలని అందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ బోనాల పండగలో టిజిఓస్ అధ్యక్షుడు ఆకుల కిషన్, సంఘ సభ్యులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగామహిళా ఉద్యోగినులు అమ్మవారికి పూజ అర్చనలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అక్షర విజేత నర్సింహులపేట**

మండలంలోని జయపురం గ్రామంలో గురువారం రోజున గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జన వికాస ప్రతినిధులు కందు నూరు సుకన్య, గుగ్గిళ్ళ స్వర్ణలత మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాల పరిశుభ్రతను అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఈ వైద్య శిబిరంలో 120 మంది రోగులకు బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులు అందించడం జరిగిందని తెలిపారు, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికేర్ హాస్పిటల్ వారికి జన వికాస వారికి జయపురం పి.హెచ్సి సబ్ సెంటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరం కార్యక్ర మంలో మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ నగేష్,మరియు వారి బృందం రాధాకృష్ణ,మేనేజ్మెంట్ కిరణ్, రాములు,శ్రీకాంత్, పి.హెచ్సి,ఏ.ఈ.ఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి జీ. వినయ్ కుమార్, ఏ.ఎన్.ఎం, విజయ, ఆశ వర్కర్లు, గ్రామ నాయకురాళ్ళు గండి ఉపేంద్ర, మంగమ్మ,కారోబార్ శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత నారాయణపేట జిల్లా/జాక్లెర్**

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని విజన్ ఏ 2జె ఆర్గ్నేషన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. గురువారం జక్లేర్ రైల్వే స్టేషన్లో ఈ అంశం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు పిల్లల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని.చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 లేదా 1800-1027-222 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టారు మరియు విజన్ ఎ2జె కమ్యూనిటీ సోషల్ మూబలైజర్ అయిన రమేష్ శైలజ స్వప్న తదితరులు పాల్గొన్నారు..

## యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**అక్షరవిజేత,పాపన్నపేట**



రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో, దాని అనుబంధ డిగ్రీ,ఇంటర్, ఐఐటి, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో, ఇంజనీరింగ్-మెడికల్ కళాశాలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ మాజీ ఎమ్మెల్యే,ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి బహిరంగ లేఖ వ్రాసినట్లు తెలిపారు. 1988 నుండి ఇప్పటివరకు అసలు ఎన్నికలు నిర్వహించలేదని, దాదాపుగా నేటికీ 37 సంవత్సరాలు కావస్తున్నా, విద్యాసంస్థల్లో ఉన్నటువంటి అనేక సమస్యలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ముఖ్యంగా హాస్టల్ కు సంబంధించిన అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యం కాపాడాలన్న విద్యార్థి యొక్క సమస్యలు తీర్చాలన్నారు. తక్షణమే రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాలకు ఎన్నికలు నిర్వహించాలని శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నంగి దేవేందర్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**



గల్ఫ్ ఎన్ఆర్ఐ అడ్వైజరీ బోర్డు సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి పై టిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అనుచరులుఈరోజు దాడి చేసి కొట్టడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈరోజు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో మృతి చెందినవారి కుటుంబీకులకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లిస్తున్న విషయం తెలిసిందే ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తన నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా గల్ఫ్ ఎన్నారై పాలసీ కింద డబ్బులు ఇవ్వలేదని అసత్య ఆరోపణలు చేయగా ఎన్నారై పాలసీ కమిటీ సభ్యుడు నంగి దేవేందర్ రెడ్డి నియోజకవర్గంలో 18 మందికి ఈ పాలసీ కింద సహాయం పొందిన వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామమైన వేల్పూర్ లోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటికి బహిరంగ చర్చకోసం వెళ్లగా స్థానిక ఎమ్మెల్యే అనుచరులు టిఆర్ఎస్ గుండాలు ఆయనపై దాడి చేసి గాయపరిచారు దేవేందర్ రెడ్డి పై దాడి 15 లక్షల గల్ఫ్ కుటుంబాల పై దాడి అని కృష్ణరావు అన్నారు అధికారం కోల్పోవడంతో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని దురుద్దేశంతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడని ఈ అబద్ధపు ప్రచారాన్ని దేవేందర్ రెడ్డి తిప్పి కొట్టడంతో సైకో గా మారి దాడులకు పాల్పడుతున్నాడని అన్నారు ప్రభుత్వం ఈ దాడి పట్ల కఠినంగా వ్యవహరించి నిందితులను కఠినంగా శిక్షించాలని జువ్వడి కృష్ణారావు కోరారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు

**అక్షరవిజేత,కేసముద్రం :**



ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల ఏండ్ల నాటి సొంతింటి కల నేరవేరుతుందని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో లక్ష్మినగర్, బ్రహ్మగారి తండ, కిష్టాపురం, జమలాపురం, బీసీ కాలనీ, లచ్చురామ్ నాయక్ తండలల్లో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసి ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా మెంబర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బాలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్, బద్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, తెరల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, ఎండీ రషీద్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ రఫీ, ఎండీ తాజోదిన్, అల్లం నిరంజన, బన్నిశెట్టి వెంకటేష్, ఎలందేర్, గొట్టం రమేష్, ముజ్జు షేక్, కోదండపని, ఎండీ రఫీ, హరి కృష్ణ, ఎండీ సమీర్, ఆగే శ్రీను, సేవల్, శ్రీను, విక్కి, దాస్యం లక్ష్మణ్, ప్రేమ్, సుందర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్






**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

అటవీశాఖ అధికారులు సారంగాపూర్ అర్బన్ పార్కులో నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషాద గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడానికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు. కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు %=ూూ% వంటి సంస్థలు పెరుగుతున్న జనాభా, తరుగుతున్నా ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం అని దీని ప్రభావం పర్యావరణం పై పడుతుందని 2018 సంవత్సరం ఆగస్టు 15 నుండి 22 వరకు దేశ రాజధాని ఢిల్లీలో 10 లక్షలకు పైగ నీడనిచ్చే, ఔషాద మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా అమ్మ పేరు మీద మొక్క నాటలని పిలుపునివ్వడం జరిగిందని,పట్టణాలలో నానాటికి కాలుష్యం పెరిగిపోతుందని భవిష్యత్ తరాల మన పిల్లలు బాగుండాలన్నా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలన్న మొక్కలు నాటి వాటిని సంరక్షించడం అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరుడు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు. ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎఫ్ వో సుధాకర్, ఎఫ్ఆర్ వో సంజయ్, ఎఫ్ఆర్ వో రవిమోహన్ ,ఎఫ్ఆర్ వో రాధికా , గ్రీన్ జనార్ధన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా చెక్కు అందజేత

**ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలి**
**బీమాఉంటే ధీమా ఉన్నట్టే**
**భీమలేనిజీవితంగమ్యంలేని ప్రయాణంలాంటిది**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో గత సంవత్సరం లో గ్రామానికి చెందిన ఎర్రం రాములు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 21805 వేల పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ తీసుకున్న 50 రోజుల లోపే కరెంట్ షాక్ తగిలి మరణించడం జరిగింది నామిని అయినా ఎర్రం లక్ష్మి కి 7 లక్షల ఇరవై తోమిది వేల బీమా చెక్కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు గురువారం జీవిత బీమా చెక్కుని స్థానిక ఎస్సై రమేష్ చేతుల మీదుగా నామినీకీ అందజేశారు. అలాగే ప్రతి నెల 3000 రూపాయలు పెన్షన్ రూపంలో 14 సంవత్సరాల పాటు మొత్తం 12 లక్షల 30000 ఇస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి గాలి నీరు కూడు గూడు ఎంత అవసరమో జీవిత బీమా కూడా అంతే అవసరము అని అన్నారు. భారతదేశ జనాభా 150 కోట్లు దాటినప్పటికీ కేవలం 10 నుండి 12 శాతం మందికి మాత్రమే ఇన్సూరెన్స్ కలిగి ఉన్నారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇన్సూరెన్స్ గురించి తెలియక చాలామంది పాలసీలు చేయలేకపోతున్నారన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి ఏదైనా జీవితంలో ఒక పాలసీ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏజీఎం శ్రీనివాస్, రీజినల్ మేనేజర్ సురేష్, మాజీ సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పద్మ రఘు గౌడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో శంకర్ కంపెనీ ఎంప్లాయిస్, గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

గోర్తీ ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికీ నగదు పురస్కారాలు అందిస్తున్న గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఫౌండర్ తిరుపతి రెడ్డికి అభినందనలు తెలిపారు. విద్యతోనే సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చుని,విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందని అన్నారు.విద్యార్థులు సేల్ ఫోన్లకు బంధీలు కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలనీ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి పదోవతరగతి ఒక పునాది అని దానిని విద్యార్థులు బలంగా నిర్మించుకుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.ఎమ్మెల్యేగా తాను గెలిసినప్పటినుండి ముఖ్యంగా విద్య, వైద్యం పైన ప్రత్యేక ద్రుష్టి పెట్టానని నాణ్యమైన విద్య, వైద్యం నగర ప్రజలందరికి అందించడమే తన లక్ష్యం అన్నారు. నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు వైష్ణవికి 15 వేలు, ఆరాధ్యకి 10 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్, ఎంఈవో సాయి రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ కిట్ల పంపిణీ

**– ముఖ్య అతిథి హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి..**



**అక్షర విజేత ఉప్పల్:**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్లో జిహెచ్ఎంసి సానిటేషన్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి రక్షణ కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను నియంత్రణకు చేసే సేవలు మరువలేనివని రక్షణ కిట్లు రెగ్యులరా వినియోగించుకొని విధులు నిర్వహించేటప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డివిజన్లో ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సక్రమంగా పనులు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డి ఈ చందన , డివిజన్ అధ్యక్షుడు బాకారంలక్ష్మణ్ , ఈగా ఆంజనేయులు ముదిరాజ్ , తుమ్మల దేవి రెడ్డి, ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్,విజయ్, బొడిగె మల్లేష్, మోహన్, ఇతరులు పాల్గొన్నారు.

# కారంచేడు అమరవీరులకు ఘన నివాళు

**అక్షర విజేత, మోర్తాడ్ :**



దళిత సంక్షేమ సంఘ మనువాదం నశించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని గురువారం మోర్తాడ్ మండల కేంద్రంలో జాతిపిత మాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద కారంచేడు అమరవీరులకు స్మరించుకొని డి ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కారంచెడు ఘటన జరిగి 40 సంవత్సరాలు పూర్తి అయిందని వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజారాం, ఉపాధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, సలదారులు ఎం ముత్యన్న, బత్తుల గంగారం పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీకాంత్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



తెలంగాణ యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసి యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రధానమైనటువంటి డిమాండ్ల మీద చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే బాలికల వసతి గృహం, ఆడిటోరియం, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కళాశాల విలీనం తదితరుల విషయాలపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంఎల్ రేవూరి..!

**అక్షర విజేత, ఆత్మకూరు దామెర / హనుమకొండ**




ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందిఆత్మకూరు దామర మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు. దామెర మండలాల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకుముందు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మకూరు మండలానికి చెందిన 428 మంది లబ్ధిదారులకు, అలాగే దామెర మండలానికి చెందిన 518 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం పదేళ్లపాటు నిరీక్షణ చేశారని, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమయ్యాయి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు.

# ముద్దు నిద్రలో కాప్రా మున్సిపాలిటీ అధికారులు

**– అధిక సంఖ్యలో అక్రమ నిర్మాణాలు..**

**అక్షర, విజేత కాప్రా:**



మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలో ఆయా డివిజన్లో లోని విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు కడుతున్న గాని మున్సిపల్ సిబ్బంది ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా మున్సిపాలిటీకి గవర్నమెంట్ కు తూట్లు పడేలా వ్యవహరిస్తుంది. మున్సిపల్ సిబ్బంది ముడుపులకాశపడి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీ అంశమైంది మున్సిపల్ సిబ్బంది పేదలపైనే గాని బడా బాబుల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ముడుపులు అందగానే సైలెంట్ ఊకుంటున్నారు. నితెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని, కాప్రా సర్కిల్ 01, జిహెచ్ఎంసి కి సంబంధించి అధికారులు/ఉన్నతాధికారులు ప్రజా సమస్యల పై, సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై ముఖ్యంగా కాప్రా సర్కిల్ 01, పరిధిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ కట్టడాల పై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కింది స్థాయి సిబ్బంది సమస్య పట్టించుకోకుండా అక్రమ నిర్మాణ కట్టడాల విషయం పై అధికారులకు సమాచారం/రిపోర్ట్ ఇవ్వకపోవడంతో వారికి కూడా అనగా కాప్రా సర్కిల్ 01, జిహెచ్ఎంసి కి సంబంధించిన చైన్ మెన్ కు కూడా గౌరవంగా వినతి పత్రం ఇవ్వాలని నేటి నుండీ వినూత్న ప్రక్రియకు శ్రీకారం.

# మాట ప్రకారం మండలానికి సింగూర్ జలాలు

**-రైతుల పట్ల ఆత్మవిశ్వాసంతో పని చేస్తున్న మంత్రి**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్**



అక్షరవిజేత,టేక్మాల్ :

ఎన్నికల సమయంలో పంట సాగు కోసం సింగూరు జలాలను టేక్మాల్ మండలానికి అందిస్తానని మాట ఇచ్చిన దామోదర్ రాజనర్సింహ ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో టేక్మాల్ మండలానికి సింగూరు జలాలు తీసుకురావడం జరుగుతుందని టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు.గురువారం నాడు టేక్మాల్ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గం లోని సింగూర్ జలాలను టేక్మాల్,అల్లాదుర్, వట్టిపల్లి,రేగోడు మండలాలకు సింగూరు జలాలను అందించే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు.టేక్మాల్ మండలానికి 8000 ఎకరాలకు సింగూర్ జలాలను అందబోతున్నాయని ఆయన తెలిపారు.ఆందోల్ నియోజకవర్గంలోని ఈ మండలాలకు 40,000 ఎకరాలకు సింగూర్ నీరందించడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతమైన టేక్మాల్ రైతులకు రెండు పంటలు పండించుకుని కల నెరవేరబోతుందని సంతోషం వ్యక్తం చేశారు.పది సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పార్టీలు సింగూర్ జలాల గురించి మాట్లాడమే తప్ప చేసిందేమీ లేదని వారు ఆరోపించారు. ప్రతిపక్షాలు ప్రతిదానికి విమర్శించకుండా అభివృద్ధికి స్వాగతించాలని వారు అన్నారు. అభివృద్ధి విషయంలో సహకరించినప్పుడే ఒక మండలం గాని,ఒక గ్రామం గాని అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలోని మాట ఇచ్చిన ప్రకారం రైతులకు బాసటగా ఉంటూ మంత్రి దామోదర్ రాజనర్సింహ పనిచేస్తున్నారని కొనియాడారు.ఒక నాయకుడు రైతుల పట్ల ఒక ప్రాంతం పట్ల పనిచేసే నాయకుడంటే దామోదర్ రాజనర్సింహ అని అన్నారు, సింగూర్ జలాలను ఈ ప్రాంతానికి అందించబోతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంగమేష్ గౌడ్, మెదక్ జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, జిల్లా మాజీ కోషన్ మెంబర్ యూసఫ్, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, జోగిపేట మార్కెట్ కమిటీ మెంబర్స్ రాజేష్ గౌడ్, సంగమేష్, మాజీ కో ఆప్షన్ మజర్ నాయకులు సత్యం, సాగర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్, శ్రీధర్ చారి, మాజీ సర్పంచులు రామచందర్ నాగయ్య,బిక్షపతి, భూమిరెడ్డి, గంపల యాదయ్య,సక్రు,సాయిబాబా, యువజన నాయకులు సాయి శేషా గౌడ్, సంగమేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన అధికారి



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని గుడేబల్లూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ టీచర్స్ డైరీ గురించి అలాగే ఐదవ తరగతి గణితం క్లాస్ అబ్జర్వేషన్ చేయడం జరిగినది అని కొంతమంది పిల్లలను గణితంలోని సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది అందరూ కూడా తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించాలని చెప్పరు అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది అని వారు తెలిపారు.

# హత్య చేసిన వ్యక్తిని జ్యుడిషియల్ రిమాండ్ కు తరలింపు

**పోలీస్ అధికారులను అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర**




అక్షర విజేత బిచ్కుంద

బుధవారం ఉదయం అడికె రమేష్ ను హత్య చేసిన దేవాడ గ్రామానికి చెందిన హుండే కాశీనాథ్ ను గురువారం పోలీసు అధికారులు జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. మృతుడు తల్లి గంగామణి ఫిర్యాదుతో, బిచ్కుంద పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం అడికే రమేష్ ను తన చెల్లి కొడుకు అయిన కాశీనాథ్ కమ్మ కత్తితో దారుణంగా నరికి చంపినాడు అని ఫిర్యాదు రాగా పోలీస్ అధికారులు క్రైమ్ నెంబర్ 168/2025 %బ/ం% 103(1) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రమేష్ కు తన భార్యతో అక్రమ సంబంధం వల్లనే, తన భార్య ప్రవర్తనలో మార్పు వచ్చిందని భావించిన కాశీనాథ్ బుధవారం హైదరాబాద్ నాచారంలో కమ్మ కత్తి కొనుగోలు చేసి అక్కడినుండి బయలుదేరి తెల్లవారుజామున రమేష్ కిరాయి ఉంటున్న ఇంటి మేడ మీదికి వెళ్లి దాక్కొని వేచి చూస్తూ తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో రమేష్ రూమ్ నుండి బయటకు రాగానే కాశీనాథ్ తన వెంట తీసుకువచ్చిన కమ్మ కత్తితో విచక్షణ రహితంగా నరికి చంపాడు. అక్కడ వీధిలోని ప్రజలు కాశీనాథ్ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో అతని భార్యకు మరియు తన అన్న రమేష్ కు మధ్య అక్రమ సంబంధం ఉన్నదని అనుమానంతోనే రమేష్ ను నరికి చంపినట్టు నిందితుడు కాశీనాథ్ ఒప్పుకున్నాడు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, డీఎస్పీ పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్ మరియు ఎస్సై మోహన్ రెడ్డి కలిసి ఇట్టి కేసులో అన్ని ఆధారాలను సేకరించి నేరస్తుడైన కాశీనాథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ఈ కేసులో అన్ని ఆధారాలను అతి త్వరగా తక్కువ సమయంలో సేకరించినందుకు బాన్సువాడ డిఎస్పీని, బిచ్కుంద సీఐ రవికుమార్ ను, ఎస్సై మోహన్ రెడ్డిని ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్లే కార్డ్సతో భారీ ప్రదర్శన

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**






అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం దగ్గర నుండి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనను ప్లే కార్డతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా టియుజెఎసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా? బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలియైనారు , మలి దశలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు , శారీరకంగా , వృత్తి రిత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయారని అన్నారు . ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు . పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన ఉద్యమకారులు ఆశలను వమ్ము చేసింది . తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు , అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామిలు నేరవేర్చుతారనీ , కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారం లోకి తీసుకుని వస్తే అనాటి నుండి హామీలు అమలు చేస్తారని సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నాము . కానీ మీరు ఫ్యూచర్ సిటీ , మూసీ సుందరీకరణ , రీజనల్ రింగ్ రోడ్డు , 6 గార్యంటీలు అందాల పోటీలంటూ వేలకోట్లు కేటాయిస్తున్నారు . సంవత్సరాల తరబడి నిత్యం రోడ్ల మీదకెక్కి ఉద్యమాలు చేసి , ఒంటి మీద పెట్రోల్ పోసుకొని , నిప్పంటించుకోని , ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు , ఉద్యమకారులకు కొంతైనా న్యాయం చేశారా ? కే.సి.ఆర్ కుటుంబం అవసరం లేని , ఉపయోగం లేని ప్రాజెక్ట్ పేరుతో కమీషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారు . మీరూ ఆ బాటలోనే నడవద్దనీ , తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఈ క్రింది డిమాండ్లను నిరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఉద్యమకారుల తరుపున కోరారు . మీరు మ్యానిఫెస్టో పెట్టిన డిమాండ్స్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపుకార్డులు జారీ చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల రూపాయల పెన్షన్ , తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్పాసులు మరియు హెల్త్ కార్డులు , ప్రభుత్వ పథకాలలో మరియు ఉద్యోగాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి , తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రీయాశీలకంగా పని చేసిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబల రామారావు , జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ , అంగిడి బిక్షం , ఎస్కే ఫక్రుద్దీన్ , తునికి పాటి చారి , ఉల్లోజు వెంకన్న , వి.రాజేష్ నాయక్ , వడ్డబోయిన వెంకటేశ్వర్లు , కొమ్ము రమా , కే అరుణ , జంపాన , అంజయ్య , బాలికొండ పాపయ్య , తుడుం వీరబాబు , గూగులోతు మాంగ్యలాల్ , గుమ్మ శాంతమ్మ , కాలింగి గురవయ్య , కుర్రి ముత్తయ్య , చాగంటి ప్రసాద్ , బండి వెంకట్ , పోలూరి రాము , ఎడవెల్లి శ్రీను , బయ్యారం శ్రీను , రామాంజనేయులు , శ్యామ్ , ఉపేందర్ , బొడ్డు నాగేశ్వరావు , మేరీ , నాగయ్య తదితరులు పాల్గొన్నారు .

# ముులుగు లో బస్సు షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

**ఋములుగులో బండారుపల్లి రోడ్డుకు బస్ షెల్టర్ నిర్మించాలి.**
**ఋజిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



ములుగు- బుద్ధారం రోడ్డుకు జిల్లా కేంద్రంలో బస్సు షెల్టర్ నిర్మించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి నిత్యం వచ్చిపోయే ప్రజలు, ప్రయాణికులకు కనీసం నిలువ నీడ లేక, కూర్చోవడానికి కూడా తగిన సదుపాయాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్సుల కోసం, ఆటోల కోసం నిరీక్షించేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ స్టేజి వద్ద వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ముఖ్యంగా ఆస్పత్రికి వచ్చిపోయే గర్భిణీలు,బాలింతలు, ఇతర రోగుల గోసలు, ఇక్కట్లు అంతాఇంత కావని ఆయన అన్నారు. ప్రయాణికులు పడే బాధలను సంబంధిత అధికారులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. గౌరవ ములుగు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై తక్షణమే స్పందించి బస్సు షెల్టర్ నిర్మించి ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలు తక్షణమే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్, ములుగు పట్టణ అధ్యక్షురాలు కోమల, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఓమర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో స్థానిక.పోరు!?

అక్షర విజేత ,శేరిలింగంపల్లి :



న్యూస్ : త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంసీపీ, ఎంపీటీసీ, గ్రామ సంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు. 6,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్సిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్సిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 666 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు, ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 639 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో అడ్పీటీ-సీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్టత్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ఎంపిటిసి,జడ్పీటిసీ స్థానాల ఖరారు రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు 566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలుజనాభాలో 56 శాతం ఉన్న చీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, ఇచ్చీ చైర్పర్సన్లు రాష్ట్ర యూనిట్ గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్ను అమలు చేయడానికి ఒక్క ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్కు పంపించారు. ఈ ఆర్డినెన్స్" చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొన్ అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్లను. దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలడ పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం...

**ఎలాంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**
**రాబోయే కాలంలో మహిళలకు పెద్దపీటలిదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్నబియ్యం**
**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శం**

అక్షర విజేత :రఘునాథపల్లి:

మాది మాటల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని నిడిగొండ, పతే షాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను, కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలలుగా సంకల్పబద్ధంగా ముందుకు సాగుతుందని అన్నారు. గత ప్రభుత్వం వయో పరిమితిలో డ్వాక్రా సంఘాలలో చేరకుండా చేశారని, ఈ ప్రభుత్వం నిబంధనలు తొలగించి ప్రతి మహిళ అన్ని పథకాలు కల్పిస్తుంది అన్నారు. . ప్రతీ సహిళన సమాజాన్ని కన్పిస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని వివరించారు,

ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వము కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ మండలానికి 600 ఇల్లు మొదటి విడతలో ఇళ్లు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో మరో మూడు విడతల్లో ఇల్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేకుండా ప్రజల సంక్షేమం కోసం వెనక్కి తగ్గమని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు పంపిణీ, మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం, రైతు రుణమాఫీ వంటి పథకాలతో ప్రభుత్వం ముందు సాగుతుందని తెలిపారు. మహిళా సంఘాల దార పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ప్రోత్సవం అందిస్తున్నట్టు వెల్లడించారు, గత ప్రభుత్వం వయంలో రూపాయలు 8:30 లక్షల కోట్ల రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, కాలేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలాంటి పథకాల ద్వారా వేలాది కోట్లు కేసిఆర్ దోచుకున్నాడని , కథ ప్రభుత్వానికి రేషన్ కార్డులు ఇవ్వడం కూడా చేతకాలేదని ఈ ప్రభుత్వం రేషన్ కార్డులతో పాటు ప్రతి ఇంటికి సన్నబియ్యం అందిస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిర్వహిస్తున్నామని ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ ముందు సాగుతున్నామని అన్నారు. భూభారత్ ద్వారా భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని వెల్లడించారు.

అనంతరం కె ఎన్ ఎన్ ఫంక్షన్ హాల్ లో 529 కొత్త రేషన్ కార్డులు , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అంతరం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారిజోడు రాంబాబు, జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, ఎమ్మార్వో ఫణి కిషోర్, ఆర్ ఐ శరత్, రవీందర్, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నామాల బుచ్చయ్య, గాదే మహేందర్ రెడ్డి, ప్రతిష్ఠాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, లోనే శ్రవణ్ కుమార్, లోన్ రవి, డిఎంహెచ్వో మల్లికార్జునరావు, డాక్టర్ కమలహాసన్, డాక్టర్ స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, విశ్వవర్ధన్ రెడ్డి, పండరి, స్టెల్లా, ఏబీ ఎం సారయ్య, రీనావతి, కుర్ర భాగ్య మహిళా సంఘాలు కార్యకర్తలు మీద గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



అక్షరవిజేత,జనగామ ప్రతినిధి :

జీడికల్ గ్రామం లో 8 కోట్ల రూపాయలతో మంజురు అయినటువంటి జనగామ నుండి జీడికల్ (వయా కళ్లెం,సిరిపురం) బీటి రోడ్డు శంకుస్థాపన ప్రారంభించారు లింగాల ఘనపురం మండల కేంద్రంలో ని ఎమ్మార్వో ఆఫీస్ నందు నూతనంగా రేషన్ కార్డులు పొందిన అన్ని గ్రామాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపురం శాసనసభ్యులు కడియం శ్రీహరి తో పాటు లింగాల ఘనపురం కాంటెస్టెడ్ జడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్, సమన్వయ కమిటీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, దేవస్థాన కమిటీ చైర్మన్, పిఎసిఎస్%ḍ% ఏఎంసీ డైరెక్టర్లు,రైతులు, నూతన రేషన్ కార్డు పొందిన లబ్దిదారులు, సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు,గ్రామశాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..




అక్షరవిజేత,శేరిలింగంపల్లి :

శేరిలింగంపల్లి డివిజన్ కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పిఏసీ ఛైర్మెన్, స్థానిక శాసనసభ్యులు అరికపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు పలువురు ప్రముఖులతో ప్రారంభించిరు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంతివనంలో నూతన హంగులతో 10వ బ్రాంచ్ ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బోకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు, సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ మరియు ఆయన కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జట్టుపోల్ కు సీఎం రేవంత్ రెడ్డి రాక

**ఘన స్వాగతం పలకనున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

అక్షర విజేత వీపనగండ్ల:



కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు జట్టుపోల్ గ్రామంలో భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, ముదిగొండ గోపి, కావలి మహేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల మహిళలు, యువకులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని వారు కోరారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లావాసి సీఎం అయిన తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా ఘన స్వాగతం పలకాలని గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవంతం చేయాలని తెలిపారు.

## రక్తదానం చేసిన శ్రీకాంత్

అక్షర విజేత మల్యాల కొండగట్టు



జగిత్యాలలోని ప్రైవేటు ఆస్పత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన ఎండి సన అనే మహిళ కు ఓ పాజిటివ్ రక్తం అవసరమవగా ముత్యంపేట గ్రామానికి చెందిన బలే శ్రీకాంత్ రక్తదానం చేసి ఆదుకున్నాడని మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు తెలిపారు.

## గాజులగూడెం పాఠశాలకు చేయూత

**విద్యార్థులకు టైబెల్ట్-షూస్ అందజేసిన విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ జనప్రియ**



అక్షరవిజేత,పాపన్నపేట

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యుత్ డివిజినల్ ఇంజనీర్ జనప్రియ చేయూత నందించారు. ప్రభుత్వ బడికి చేయూత నిచ్చి, మెరుగైన విద్య అందించ డానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యుత్ శాఖ డీఈ జనప్రియ పిలుపు నిచ్చారు. గురువారం పాపన్నపేట మండలం గాజుల గూడెం ప్రాథమికోన్నత పాఠశాల లో బడికి భరోసా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈ జనప్రియ విద్యార్థులకు షూ, సాక్స్, టై, బెల్టు లను అందచేశారు. అనంతరం మాట్లాడుతూ సర్కార్ పాఠశాల ల్లో మెరికల లాంటి విద్యార్థులు ఉంటారని చెప్పారు. వారికి ప్రోత్సాహం ఇస్తే, ప్రతిభా వంతులు గా తయారు అవుతారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. గాజుల గూడెం పాఠశాలలో పలువురు విద్యార్థులు గురుకుల పాఠశాల లకు సెలెక్ట్ కావడం గర్వ కారణం అన్నారు. సుమారు 23 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి, గాజుల గూడెం పాఠశాల లో జాయిన్ కావడం గర్వ కారణ మన్నారు. మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి స్థానికులు డీఈ జనప్రియ సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాయిసిరి, ఏడుపాయల మాజీ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, చిత్రియాల్ మాజీ సర్పంచ్ రాజయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం ఆరోగ్య, టీచర్ లు రవీందర్ రెడ్డి, వేణు గోపాల్, మల్లేశం, రామ కృష్ణయ్య, శివరాములు, అంజుం బేగం, సాయిలు చారీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్య ఉపాధి పై ప్రత్యేక దృష్టి.

**స్వయం ఉపాధి పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**
**నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తూడి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకొని అటు ప్రభుత్వ ఉద్యోగ కల్పన కోసం ఇటు స్వయం ఉపాధి కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి వారి అర్హతకు తగ్గ ఉపాధిని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని వారు తెలిపారు.వనపర్తి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని ఇక్కడ నైపుణ్యాలను బట్టి ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఇక్కడ శిక్షణ పొందవచ్చునని వారు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలి..

**స్టాక్, సేల్స్ రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలి...**
**నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**చందుర్తి మండలంలోని ఎరువులు విత్తనాల దుకాణాలు, పీఏసీఎస్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...**



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

నిబంధనల ప్రకారం ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం, చందుర్తి మండల కేంద్రం, సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు గల దుకాణాల్లో నిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు. పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బైక్ అదుపు తప్పి ఆర్టీసీ కండక్టర్ కు తీవ్ర గాయాలు..

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వంకాయల రాములు వేములవాడ బస్ డిపోలో ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం కిష్టంపేట నుంచి డ్యూటీ నిమిత్తం వేములవాడకు వెళ్లే సమయంలో కొనాయిపల్లి గ్రామ శివారు వద్ద అతడి బైక్ అదుపుతప్పింది. దీంతో కండక్టర్ రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కండక్టర్ రాములును వేములవాడలోని చాణక్య నర్సింగ్ హోమ్‌కు తరలించారు.



# ఖమ్మం నగర కూరగాయల మార్కెట్ రిటైల్ వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం





**అక్షర విజేత ఖమ్మం:-**

స్థానిక కూరగాయల మార్కెట్ లో రిటైల్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి నగర ఉపాధ్యక్షులుఎం.డి ఫజల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహరించారు.ముఖ్య అతిథులుగా ఏఎంసి ఛైర్మెన్ ,వైస్ ఛైర్మన్ , యర్రగర్ల హనుమంతరావు ,తల్లాడ రమేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి , కమర్తపు మురళి, అష్రీఫ్ మొహమూద్ కార్పొరేటర్ రాపర్తి శరత్ , బాణాల లక్ష్మణ్ , ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ ,వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆంజనేయులు , మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు గజమాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించినారు

ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ సమస్యలు వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటుకు అధికారుల కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మార్కెట్ కమిటీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు**



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండల కేంద్రంలో పెద్దమ్మతల్లి ఆలయం, ఆదర్శ మోడల్ పాఠశాలలోని శాస్త్ర ప్రయోగశాలకు 14 లక్షల 50 వేలు, ఆదర్శ మోడల్ పాఠశాల లోని పాఠశాల సంబంధించిన పునరుద్ధరణ పనులకు 9 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు చేశారు. గణపురం మండలం బుద్దారం లో శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ పోచమ్మ తల్లి,శ్రీ బీరన్న ఆలయాలు, భూపాలపల్లి మండలం గుడాడుపల్లి లో పెద్దమ్మ ఆలయాలల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సభా వేదికల్లో ఎమ్మెల్యేమాట్లాడుతూ.దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధినిపూర్తిగావిస్మరించిందని, పదేళ్లలో ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆలయాలగురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరి గుట్టతో పాటు రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

**2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే.**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు.వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి.తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు.ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు.పైరవీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞాన నిధి కేంద్రాలు గ్రంథాలయాలు.

**రాష్ట్రంలోనే మొట్ట మొదటి డిజిటల్ లైబ్రరీని ప్రారంభ.**
**ఎంపీ డా :మల్లురవి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

ప్రతి వ్యక్తికి గ్రంథాలయాలు జ్ఞాన నిధి కేంద్రాలుగా ఉపయోగపడతాయని నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీని వారు.ప్రారంభించారు.మారుతున్న కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకునే రీతిలో ఈ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారని ఇందులో చదవడంతోపాటు వినటం కూడా.జరుగుతుందన్నారు.ఈ ఆధునిక గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిపి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్ల చైర్మన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామము అభివృద్ధి పరిచే నాయకుని ఎన్నుకోవాలి

**బత్తిని శ్రీనివాస్ గౌడ్**



**అక్షర విజేత గజ్వేల్ :**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి పరిచే నాయకుడు అనునిత్యం గ్రామ ప్రజల శ్రేయస్సు కోరుకునేవాడు ప్రజలకు కష్టం వచ్చినప్పుడు నేనున్నా అని ధైర్యం ఇచ్చే నాయకుడు, గ్రామ అభివృద్ధి వైపు నడపగలిగిన నాయకున్ని గెలిపించుకోవాలి అని బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా ప్రజలు గెలిపించుకునే వారి నాయకుల లక్షణాలు ఎలా ఉండాలంటే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వీలైతే మంచి కంపెనీలు గ్రామానికి తీసుకురావాలిఅని అన్నారు. అందులో భాగంగా మొదటి ప్రాధాన్యత గ్రామ ప్రజలకు యువకులకు ఇవ్వాలి ఎక్కడైతే ఆర్థిక అభివృద్ధి జరుగుతుందో అక్కడ ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది.ముఖ్యంగా విద్య వైద్య రక్షణ( పోలీస్ వ్యవస్థ) క్రీడలు అన్ని రంగాలలో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్లాలి ముందుగా సర్పంచ్ గా గెలిచిన వ్యక్తి పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలందరినీ సమానంగా చూస్తూ ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాలను ముందుగా బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు అందేలాగా చేయాలి. సర్పంచ్ గా గెలిపించుకునే వ్యక్తి ఎలా ఉండాలంటే ఇంతకుముందు గ్రామం కోసం ఖర్చుపెట్టిన వాడు అయి ఉండాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే వాడై ఉండాలి. అటువంటి వ్యక్తిని ఓటు వేసి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత.

**ఆర్థిక సాయం అందించిన బారాస పార్టీ**
**ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన లక్ష్మణ్ బాబు. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ పట్టణ కేంద్రానికి చెందిన పిఎసిఎస్ ఛైర్మన్ కాసర్ల కుమార్ భార్య అనారోగ్యంతో బాధపడు తుంటే వారిని పరామర్శించి ధైర్యం కల్పించారు. అనంతరం రామంజపూర్ గ్రామంలో మండల మాజీ ఎంపీపీ బుర్ర రజిత, సమ్మయ్య తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు అనంతరం వెల్తుర్లపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు గన్నెబోయిన రాజు కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి వారి కుటుంబానికి వారి పిల్లలకు పార్టీ ఎల్లవేళలా అందుబాటు లో ఉంటదని తెలిపారు అనంతరం వెంకటాపూర్ పట్టణానికి చెందిన గుర్రం వెంకటస్వామి కోడలు ప్రవళిక మరణించగా వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, జిల్లా సీనియర్ నాయకులు భూక్య జంపన్న, మహమ్మద్ అల్మియా, మాజీ సర్పంచ్ సాదా యాదగిరి, మాజీ ఎంపీటీసీ వీరమల్లు, సీనియర్ నాయకులు చంటి భద్రయ్య, సుధాటి సంపత్ రావు, వెల్తుర్లపల్లి మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, సోషల్ మీడియా వారియర్స్ చిగురు దేవేందర్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు మొలుగూరి మహేందర్,

శెట్టి శ్రీధర్, తోట సంపత్, బొంతల శ్రీనివాస్ చిట్టి మల్ల ఓం ప్రకాష్ టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు గురుపీఠంలో ప్రత్యేక పూజలు.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠమునకు వచ్చిన గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజీపేట పద్మ వెంకటేశ్వర్, మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిభట్ల రైతులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి.

**నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం**
**హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల గ్రామస్తులు గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఇళ్ల స్థలాల గూర్చి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ (మామ) మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదిభట్ల గ్రామ రైతులు టిసిఎస్, టాటా అడ్వాన్స్ కంపెనీలకు 600 ఎకరాల వరకు ఆదిభట్ల రైతులు తమ భూములను ఇవ్వడం జరిగింది. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం, కుటుంబానికి ప్లాటు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తర్వాత మా దురదృష్టం కొద్దీ వైయస్సార్ చనిపోవడం జరిగింది. తర్వాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వనికి ఎన్నిసార్లు విన్నపించిన పట్టించుకోలేదు నేడు కలెక్టర్ కి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై ఎంతకైనా పోరాడానికి ఏం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమల పెల్లి సురేష్, జి.దర్శన్, పల్లె రజనీకాంత్, పల్లె నరేందర్, నరసింహా, జన్మ శ్రీశైలం, కో ఆప్షన్ నెంబర్ పల్లె శ్రీకాంత్ గౌడ్, పాండు రంగారెడ్డి, పెద్ద శ్రీనన్న, పల్లె శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బాబు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకోటి రామరాజు కృషి, పట్టుదల గొప్పది



**అక్షర విజేత గజ్వేల్:**

భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాల పవిత్రత వాటి విశిష్టత తెలియజేసి గజ్వేల్ సి.ఐ సైదాకి గురువారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. అనంతరం సి.ఐ సైదా అక్కడ ఉన్న పోలీస్ డిపార్ట్మెంట్ వారందరికీ తలంబ్రాల ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా సి.ఐ సైదా మాట్లాడుతూ రామకోటి రామరాజు మా పోలీస్ డిపార్ట్మెంట్ అందరి చేతుల మీదుగా గోటితో ఓడ్లను ఓలిపించి భద్రాచల కల్యానానికి అందించడం మా అదృష్టం అన్నారు. అలాగే కళ్యాన అనంతరం తలంబ్రాలు తీసుకొచ్చి ఇవ్వడం రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అన్నారు. ప్రతి వ్యక్తితో రామనామాన్ని లిఖింపజెపించడం అనేది అందరికీ సాధ్యం కాదన్నారు. రామకోటి రామరాజుకే సాధ్యమైందన్నారు.

## నూతన సంఘ భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు వినతి

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సత్యం**



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం లంబాడిపెల్లి గ్రామానికి చెందిన శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం సభ్యులు గురువారం స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి తమ గ్రామంలో నిర్మించదలచిన నూతన సంఘ భవన నిర్మాణం కొరకు 10 లక్షలు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధుల మంజూరు చేస్తానని తెలిపినట్లు సంఘ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వేముల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పెంట రమేష్,కోశాధికారి వేముల మల్లేశం,ఉపాధ్యక్షుడు పెంట శ్రీధర్,జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంట సుధాకర్,కాంగ్రెస్ నాయకులు మిల్కూరి గంగారెడ్డి,పద్మశాలి సంఘ సభ్యులు పెద్దూరి లక్ష్మీరాజ,వేముల ప్రభాకర్,వేముల సతీష్ వేముల రాజు,వేముల మధుసూధన్,వేముల అనిల్, వేముల సాయి ప్రసాద్,వేముల సాయి,అర్చన పెల్లి మల్లేశం,పెంట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటతో రైతులకు అధిక లాభాలు

**పామాయిల్ తోటను ప్రారంభించిన**
**గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారంలో గురువారం రోజు రైతు దాసరి ఎల్లం పొలంలో పామాయిల్ మొక్కను నాటి పామాయిల్ తోటను ప్రారంభించిన గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,మామిడి కృష్ణ,రాజలింగం గౌడ్,డాకిరెడ్డి బుచ్చిరెడ్డి,శాంతం స్వామి,గజ్వేల్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేత నాగరాజు,జిల్లా వ్యవసాయ అధికారులు ఏడిఏ బాబు నాయక్,ఏఓ నాగరాజు, ఏఈఓ లు గణేష్,మాధవి,నలిన్,నర్సింలు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటుకు శ్రీను,కొండల్ రెడ్డి,మల్లారెడ్డి,కప్ప భాస్కర్,ప్రేమ్ కుమార్,రైతులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మార్కెట్ యాకోబు 'దశ దిన 'కార్యక్రమం

**అక్షర విజేత ఖమ్మం 3టౌన్:-**



ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. కె.లతీఫ్ తండ్రి యకుబ్ దశదిన కర్మలకు హాజరైన రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి,పాల్గొన్న ముఖ్య నాయకులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ,వైస్ చైర్మన్ తల్లాడ రమేష్,ఆత్మ కమిటీ చైర్మన్ చిన్న వెంకటేశ్వర్లు ,రెంటల ప్రసాద్,సింగు రాజయ్య,ఎండి అశ్రీఫ్,భాణాల లక్ష్మణ్,బొమ్మ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం...**
**మహిళల పేరు మీదే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జారీ...**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న విప్...**





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, మహిళల ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ, షేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పేద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20 వేల పై చిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేశామని, రైతు బీమాకు 3 వేల కోట్లు అందించామని అన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఐకెపి నుండి గత సీజన్ లో 63 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 177 కోట్ల విలువ గల 7,63,877 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తద్వారా జిల్లా మహిళా సమైక్య సంఘాలకు 17 లక్షలు, 48 గ్రామ ఐక్య సంఘాలకు 1 కోటి 55 లక్షల కమీషన్ రావడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లలో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప, శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టిసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని అన్నారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు, 2025 – 26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు. 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వారు తీసుకున్న రుణం మాఫీతో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదని అన్నారు. ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, అన్ని మండలాల ఏపీఎం లు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు నిర్వహించాలి...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**సనుగుల, రామారావుపల్లె లో ఆకస్మిక తనిఖీ..**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకొని ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. చందుర్తి మండలంలోని రామారావుపల్లె గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా తిరగడం గమనించిన కలెక్టర్.. వాటిని నియంత్రించాలని పంచాయతీ సెక్రెటరీ, అధికారులను ఆదేశించారు.

**గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు నిర్వహించాలి..**

సనుగుల గ్రామపంచాయతీ పరిధిలో రహదారుల వెంట ఇరువైపులా గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడం, రహదారి వెంబడి వర్షపు నీరు ఉండడాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల వెంట గడ్డి, ఇతర మొక్కలు వెంటనే తొలగించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నిత్యం పారిశుద్య పనులు చేయించాలని, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పరకాలలో ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు

**మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,**
**మహిళల స్వావలంబన దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది**
**పరకాల పట్టణంలోని మహాదేవ్ కన్వెన్షన్ హాల్ లో పరకాల నియోజకవర్గ స్థాయిలో ఘనంగా జరిగిన**
**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి**





**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో గురువారం పట్టణ కేంద్రంలోని వేల్లంపల్లి రోడ్ యందు మహాదేవ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పరకాల నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్ లు శ్రీమతి స్నేహ శబరిష్ డాక్టర్ సత్య శారద తో కలిసి వడ్డీ లేని రుణాలు, బీమా చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.... మహిళల సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహిళల అభివృద్ధికి సోలార్ ప్లాంట్లు,ఉచిత బస్సులు ప్రయాణం,పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు,బజార్లు,స్కూల్ యూనిఫాం స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల వంటి అంశాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. వెనుకబడిన మహిళలకు చేయూతగా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అధికారుల సహకారంతోనే మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో మహిళల సంక్షేమానికి రూ. లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో చట్టసభలలో రిజర్వేషన్ల తీర్మానాన్ని కేంద్రానికి పంపినట్టు వెల్లడించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ,పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రలో అపర భగీరధుడుగా నిలిచిన తుమ్మల నాగేశ్వరరావు

**-ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి!**
**-75 కోట్ల తో కృష్ణా గోదావరి జలాల అనుసంధానం.!**
**-75 కోట్లతో లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు.!**
**-రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు.!**
**-145 కిలో మీటర్లు ప్రవహించి ఖమ్మం జిల్లా చేరుకున్న గోదావరి.!**
**-ఎన్నెస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి.!**
**-వైరా రిజర్వాయర్ కు 1500 క్యూసెక్కుల గోదావరి జలాలు..!**
**-సంబరాలు చేసుకుంటున్న ఖమ్మం జిల్లా రైతాంగం....!**
**-మంత్రి తుమ్మల కు రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతాంగం....!**



అక్షర విజేత ఖమ్మం:

ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు.....ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్దాలు చేయాల్సిన పని లేదు......సాగునీటి కోసం ఆందోళనలు.....ఉద్యమాలు చేయాల్సిన పని లేదు.....సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టుకోవాల్సిన పని అసలే లేదు.....ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలలు ప్రవహించబోతున్నాయి. ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటలతో కళకళలాడబోతున్నాయి. ఖమ్మం జిల్లా కృష్ణా గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది. ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శావ్వత విముక్తి లభించింది. ఇంతకాలం చెంతనే గోదావరి ప్రవహిస్తున్నా..లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా చుక్క నీరు కూడా వ్యవసాయానికి నియోగించుకోలేదని దుస్థితి ఖమ్మం జిల్లా రైతాంగానిది. ఉత్తుంగ తరంగ ఘోషతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఖమ్మం జిల్లా ను ఒరుసుకుంటూ వెళుతున్న గోదావరి ని చూస్తూ ఉండటం తప్ప చుక్క నీరు కూడా వినియోగించుకోలేక పోయారు. దశాబ్దాల తరబడి ఖమ్మం జిల్లా రైతాంగం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరి జలాలలో పసిడి పంటలు పండించాలని కలలు కంటున్నారు. ఇప్పుడు ఆ కల నిజమయింది. దశాబ్దాల స్వప్నం సాకారమయ్యింది. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. వృధాగా పోతున్న గోదావరి జిలాలను ఒడిసి పట్టి ఖమ్మం జిల్లా రైతాంగాని కి అందించటం కోసం మంత్రి తుమ్మల చేసిన కృషి ఫలించింది. తుమ్మల సంకల్పంతో ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాల కు శావ్వత విముక్తి లభించింది. ఎన్నికల సమయంలో తుమ్మల స్పష్టంగాచెప్పారు...

.గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం పాదాలు కడుతానని....సీతారామ ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించటం తన జీవిత లక్ష్యమని తుమ్మల చెప్పారు. ఆయన చెప్పిన విధంగా నే నేడు గోదావరి జలాలలు ఖమ్మం జిల్లాలో పరవళ్లు తొక్కుతున్నాయి. జిల్లాలోని బీడు భూములలో గోదావరి జలాలలు పరుగులు పెడుతున్నాయి. కేవలం 75 కోట్ల రూపాయల వ్యయంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా కు తరలించే విధంగా తుమ్మల రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజీవ్ కెనాల్ గురించి వివరించి ఆయను ఒప్పంచారు. ఆతరువాత తుమ్మల సాగు నీటి రంగ నిపుణులతో చర్చిచారు. అధికారులు సంప్రదించారు. తన ఆలోచనలను ఆచరణలో పెట్టారు. గత ఏడాది 13న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జలవనరుల శాఖా మంత్రి ఉతమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్ లింక్ కెనాల్ కు శంఖుస్దాపన చేశారు. కేవలం 75 కోట్ల తో రాజీవ్ లింక్ కెనాల్ పనులను పూర్తి చేయించి. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలలు 145 కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా ప్రవహింపజేసి వైరా రిజర్వాయర్ కు తరలించారు. వైరా రిజర్వాయర్ తోపాటు పెనుబల్లి మండలం లంకాసాగర్ , తల్లాడ, జూలూరుపాడు, ఏన్కూరు, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు 1800 క్యూసెక్కుల గోదావరి జలాలలను తరలిస్తున్నారు. సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు

ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్లతో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరిన వేళ రైతాంగం

గోదారమ్మ కు పూజలు చేస్తూ.. రేవంత్ సర్కార్ ను మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఆశ్చర్యకరంగా రాజీవ్ లింక్ కెనాల్ నుంచి ఎన్నెస్పీ కెనాల్ లో ప్రవేశించిన గోదావరి జలాలు ఎన్నెస్పీ 21 ఎంబిసీ లో 13 కిలోమీటర్లు వెనక్కి (రివర్స్) లో ప్రయాణించి వైరా రిజర్వాయర్ లో కలుస్తున్నాయి. సీతారామ పంప్ హౌస్ నుంచి 145 కిలోమీటర్లు ప్రవహించిన గోదావరి జలాలు రాజీవ్ కెనాల్ ను ఎన్నెస్పీ 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ వద్ద అనుసంధానం చేశారు. దీంతో గ్రావిటీ పై గోదావరి జలాలు అత్యంత సులువైన మార్గం లో అతి తక్కువ ఖర్చుతో ఖమ్మం జిల్లా లో లక్షా ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు తుమ్మల నాగేశ్వరరావు ప్రణాళిక రచించారు. ప్రణాళిక రచించటమేకాదు పనులను ప్రారంభించి శరవేగంగా ఆ పనులు పూర్తి చేసి నేడు రైతాంగానికి గోదావరి జాలాలను అందించారు. కాలువలలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామని తాము బతికి ఉండగా తమ పంటచేలలో గోదావరి జలాలను చూస్తమను కోలేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటు రేవంత్ సర్కార్ కు రైతులు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఇకపై ఏడాది పాటు సాగర్ ఆయ కట్టు తోపాటు యావత్ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు సాగునీటి వియోగానికి అందబోతున్నాయి. 365 రోజులు రైతాంగం రెండు పంటలు పండించబోతున్నారు. బీడు భూములన్నీ పచ్చని పంటలతో విరాజిల్లబోతున్నాయి. యావత్ ఖమ్మం జిల్లా సశ్యశ్యామలం కాబోతోంది. తాను రైతాంగానికి ఇచ్చిన మాట కోసం....తన ప్రాంతం....తన జిల్లా.......తన రైతాంగం తనను నమ్మకున్న జనం కోసం....ఆను రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం తుమ్మల అవిశ్రాంతంగా కష్టపడ్డారు. రేయనకా పగలనకా కాలువలపై తిరిగి పనులు పూర్తి చేయించారు. అధికారులను పరుగులు పెట్టించారు. ముఖ్యమంత్రిని ఒప్పించి జిల్లా మంత్రులను, నాయకులను సమన్వయపరచి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం శరవేగంగా పూర్తి చేయించారు. నేడు గోదావరి జలాలు ఖమ్మం జిల్లా బీడు భూములలో నాట్యం చేస్తున్నాయి, పరవళ్లు తొక్కుతున్నాయి. గోదావరి కృష్ణా నదుల అనుసంధానం కోసం నాలుగు దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేసిన తుమ్మల నాగేశ్వరరావు ఎట్టకేలకు

భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో తన కల సాకారం చేసుకున్నారు....రాజకీయ ప్రత్యర్థులు ఇంటా బయటా ఇబ్బందులు పెట్టినా ఆరోపణలు చేసినా మౌనంగా భరించి లక్షలాది మంది రైతాంగం కు మేలు చేసేందుకు పట్టుదలతో ముందుకు సాగారు. తుమ్మల చరిత్రలో అపర భగీరథుడు గా నిలిచారు.

గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు చేరి కృష్ణా బేసిన్ లో ని సాగర్ ఆయకట్టుకు చేరుకోవటంతో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం పూర్తియింది.

మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరించి. ఆయన రాజకీయ లక్ష్యం నెరవేరింది....ఆయన జీవిత ఆశయం పూర్తియింది.!

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అమలు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది...**
**రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజి తో ఆరోగ్య శ్రీ లబ్ధి...**
**పేదలకు సొంత ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం...**
**వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్స్‌లో**
**నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్...**



అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, ఇందులో భాగంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి వేములవాడ పట్టణంలో గల మహా లింగేశ్వర గార్డెన్స్ లో వేములవాడ రూరల్, అర్బన్ మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డు ఒక గుర్తింపు కార్డుగా మారిందని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డుతో పాటు గత ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు అప్పటి ప్రభుత్వం అందించిందని, ప్రస్తుతం మన ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని అన్నారు. పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడితే కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ క్రింద చికిత్స పొందే అవకాశం లభించిందని అన్నారు. నేడు వేల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి అర్హులకు రేషన్ కార్డులను మంజూరు చేయడంలో కృషిచేసిన అధికారులకు ప్రభుత్వ విప్ అభినందనలు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుల్లో భవిష్యత్తులో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలలోని మహిళలకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా, 2 లక్షల రూపాయల లోన్ బీమా కల్పించామని అన్నారు. పెట్రోల్ బంక్, ఆర్టీసీ కి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు అనేక రంగాలలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, ఆదానీ, అంబానీ లకు పోటీగా మన మహిళలు వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణ ను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ కు 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 353, రూరల్ మండలంలో 174 నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, వీటి ద్వారా దాదాపు 3,000 మంది పేదలకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్, ఆధార్ కార్డు, ల

కరెంట్ కనెక్షన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా 14 వేల లబ్దిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు అదనంగా 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, డిఎం సివిల్ సప్లై రజిత, తాసిల్దార్లు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ నూతన ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. రవికుమార్, తదనంతరం గురువారం రోజు ఐపీఎస్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.

# ఆటో డ్రైవర్ రవి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని కనకదుర్గ కాలనీకి చెందిన కొండ్ర రవి అనారోగ్యానికి గురై మృతి చెందడం జరిగింది.ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు చాలా బీద కుటుంబం వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబానికి రామకృష్ణాపూర్ ఆటో యూనియన్ సభ్యులు పదివేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య,అధ్యక్షుడు ఎనగంటి సంపత్, ఉపాధ్యక్షులు పాక అంజయ్య, ప్రధాన కార్యదర్శి జీడి రవి, చెన్నాల సారయ్య,ముల్కల నరసయ్య,అలక పున్నం,వాసం సది, తదితరులు పాల్గొన్నారు.




printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

## గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోగురువారం భూపాలపల్లి,ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగాసన్మానించిఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఇబ్రహీంపట్నం డిపో 18 జూలై 2025 శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటల నుండి 13:00 గంటల వరకు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పరిధిలోని ప్రయాణికులు పాల్గొని తమ విలువైన సూచనలు, సలహాలు తెలియజేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిఎం వెంకట నరసప్ప తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో పాల్గొనవలసిన వారు
ఫోన్ నెంబర్.9959226141 ను సంప్రదించాలని తెలిపారు.

## 2వ టౌన్ ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, నిజామాబాద్ :**

ఇటీవల రెండవ టౌన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముజాహిద్ ను మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై ముజాహిద్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ జియా అహ్మద్, అసద్ పటేల్, షేక్ అఫ్సర్ లు ఉన్నారు.

## ఎమ్మెల్యే చోరవతో పాఠశాల టైంకి బస్సు సౌకర్యం.

**ఎలిమినేడు గ్రామస్తులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకి అడ్మిషన్స్ పెరగడంతో మేటిల్ల, మాదాపురం గ్రామాల నుండి ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలకి ఎక్కువ సంఖ్యలో పాఠశాల పిల్లలు చేరడం వల్ల పిల్లల కు స్కూల్ టైంకి బస్ సౌకర్యం లేక ఇబంధిపకడుతున్న సందర్భంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి విషయం గత వారంలో తెలియచేయడం జరిగింది. ఎమ్మెల్యే చొరవ తీసుకొని డీఎంకి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నుండి బస్ ప్రారంభం కావడం జరిగింది. "ఉదయం ఇబ్రహీంపట్నం - పోచారం- మేటిల్ల- ఎలిమినేడు- మాదాపురం". మల్లి సాయంత్రం మాదాపురం- ఎలిమినేసు- మేటిల- పోచారం- ఇబ్రహీంపట్నం స్కూల్ టైంకి అనుగుణంగా వస్తుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కొంపల్లి మున్సిపాలిటీని నెంబర్1గా తీర్చిదిద్దుదాం శ్రీశైలం గౌడ్

**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కొరకు పార్టీ నాయకులు పలు సమస్యలు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకొనివచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు,సిసి రోడ్లు, డ్రైనేజీ,చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేపించరు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అందులో భాగంగా జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేసారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్, మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు.పత్రిక సమావేశం ద్వారా కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 70 లక్షలతో పిఎంఆర్ ఎన్‌క్లేవ్ (నియోలజీస్) నుండి దుర్గా నర్సరీ గార్డెన్స్ ద్వారా చావల వరకు 600%వీవీ% దయా %=జజ% పైప్‌లైన్, కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని రాఘవల్ వేర్ హౌసింగ్ ఎదురుగా (ఓపెన్ లేఅవుట్) నుండి పామ్ మెడోస్ గేట్ వరకు ఇన్నోవేటివ్ స్పేస్‌లను క్రాఫ్టింగ్ మంజూరైంది. కోటి 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లో పామ్ మెడోస్ గేట్ నుండి శాంతి నగర్ కాలనీ మీదుగా స్ప్లెండిడ్ అపర్ణ పామ్ అవెన్యూ మరియు సహజ సెరీన్ అపార్ట్‌మెంట్ నుంచి పట్టన ప్రకృతి వనము మీదుగా అపర్ణ సెప్టిక్ ట్యాంక్ వరకు 600% దయా పైప్‌లైన్ మంజూరైంది..45 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని సర్వీస్ రోడ్ వద్ద మికాసా స్టెర్లింగ్ రోడ్డు ద్వారా నోముల నిర్వాణ ద్వారా అపర్ణ పామ్ వరకు పైప్‌లైన్ మంజూరైంది. 43 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.06లో అను ఫర్నిచర్ షాపు నుండి లక్కీ టెంట్ హౌస్ వరకు రోడ్డు మంజూరైంది.5 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని వార్డు నెం.1లోని ఊర చెరువు కట్టను సుందరీకరణ. 35 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో శ్రీ వేద నిలయం నుండి బాలాజీ విల్లాస్ వయా సాయి హంస నిలయం వరకు వైష్ణో



ఎన్‌క్లేవ్‌కు చేరుకునే రోడ్డు మంజూరైంది.. కొంపల్లి మున్సిపాలిటీలో వార్డు నెం.08లో నారాయణ స్కూల్ ద్వారా %బాం% రెసిడెన్సీని %బాంజ% బ్రుందావన్ హైట్స్ వరకు మంజూరైంది.. 3 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని పారిశ్రామిక ప్రాంతంలో దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ధనరేఖ నిలయం వరకు %దీ% రోడ్డు మంజూరైంది. 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో సంజీవని మెడికల్ షాప్ నుండి విబ్రాంత్ విద్యుత్ అపార్ట్‌మెంట్ నుండి దుర్గా ఎన్‌క్లేవ్ వరకు సిసి రోడ్డు మంజూరైంది.ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి,అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, డప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్ , రాజశేఖర్ తో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, పాల్గొన్నారు..

## బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు బహిరంగ లేఖ



**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గం శాంతియుతంగా ఉంటే బీఆర్ఎస్ గుండాలకు కళ్ళు మండుతున్నాయని ఏనాడు గల్ఫ్ కార్మికుల గురించి పట్టించుకోని గత ప్రభుత్వం ఆ ప్రభుత్వంలోని నాయకుడు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం లేదని మీడియా ముందు అసత్యపు ఆరోపణలు చేశారని దానికి బదులుగా మా డీసీసీ అధ్యక్షులు లబ్ధి పొందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలను వేల్పూర్ లో మహాత్మ గాంధీ విగ్రహం వద్దకు తీసుకువస్తామని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేఖ సమావేశం మాట్లాడారు. మేము ఎక్కడ కూడా ప్రశాంత్ రెడ్డి ఇంటిని గాని ఆఫీసులని గాని ముట్టడిస్తామని దాడిచేస్తామని చెప్పలేదని అటువంటి దాడులను కాంగ్రెస్ పార్టీ సహించదని ముఖ్యంగా నేను కూడా ఒప్పుకునేది లేదని అన్నారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరైనా సవాళ్లు విసరవచ్చు ప్రజాస్వామ్యానికి లోబడి సమాధానాలు చెప్పవచ్చు ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం పరిణవిల్లుతుంది ప్రజా ప్రభుత్వం అందరికీ సమాన హక్కులు కల్పించిందని గల్ఫ్ బాధితుల పరిహారం అందిన కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు అసత్యం అని నిరూపించడానికి మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు తీసుకువస్తామని చెప్పడం జరిగిందని. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై విమర్శలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని. కానీ ప్రభుత్వ హామీలపై అక్కడే నిరసన కార్యక్రమం చేపడతామని గుండాయిజానికి నిదర్శనంగా లేదావేరే ఏ రోజైనా ఆ కార్యక్రమం పెట్టుకోవచ్చు కదా గతంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వస్తే వారిపై దాడి చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు.ఇప్పుడు మేము కార్యక్రమం ఏర్పాటు చేస్తే దానికి బదులుగా అదే రోజు అక్కడే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి గుండాయిజాన్ని ప్రదర్శించాలని చూస్తున్నారు.చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు వారి ప్రభుత్వం పోయినా వారి పదేళ్ల అహంకారాన్ని తరిమికొట్టినా వారిలో ఇంకా మార్పు రావడం లేదని పదేళ్లుగా వారు ఆర్థిక విధ్వంసానికి పాల్పడ్డారు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో మీ అందరికీ తెలుసు అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాన్ని నూతన రేషన్ కార్డులను సన్న బియ్యం పంపిణీ రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేకనేకమైన పథకాలను అమలు చేస్తూనే అప్పులను తీరుస్తూ వడ్డీలు కడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందని అన్నారు.10 సంవత్సరాలు అధికారంలో ఉండి రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు రుణమాఫీ విషయంలో దొంగ ఏడుపులు ఏడుస్తుంది. రుణమాఫీ అక్కడక్కడ కొంతమందికి కాని విషయం నేను కూడా ఒప్పుకుంటున్నాను ప్రభుత్వ పెద్దలతో నేను నిత్యం మాట్లాడుతున్నానని మెల్లగా ప్రజా ప్రభుత్వం ఎంతో కొంత మిగిలిపోయిన ఆ రుణమాఫీ ని కూడా పూర్తి చేస్తుందని దానికి కొంచెం ఓపిక పట్టాలి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి గ ప్రాణం పెట్టి తెలంగాణ రాష్ట్ర పురోగతి కోసం కష్టపడుతున్నారు. ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిననాటి నుండి రైతుల సంక్షేమం కొరకు దాదాపు లక్ష కోట్ల రూపాయలను ఖర్చుపెట్టింది. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియంతలా వ్యవహరించి ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టులు చేయించేవారుని ఈ ప్రజా ప్రభుత్వంలో అందరికీ సమాన న్యాయం ఉంటుందన్నారు. పోలీసుల సూచన మేరకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండడానికి ప్రజల సౌకర్యార్థం పోలీసు వారికి సహకరించడం జరిగిందన్నారు. విజ్ఞులైన బాల్కొండ నియోజకవర్గ ప్రజలు అన్నిటినీ గమనించి ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా ఉంటారని కోరారు.

## దమ్ముంటే చర్చకు రా-ప్రభుత్వంపై అబద్ధాలు మాట్లాడటం మనుకో

### ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హెచ్చరిక

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ప్రజలకు ఇచ్చిన హామీలపై దమ్ముంటే చర్చకు రా - లేకుంటే ప్రభుత్వంపై అబద్ధాలు మాట్లాడటం మనుకోవాలని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తే సహించేదిలేదని మానాల మోహన్ రెడ్డి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని హెచ్చరించారు. ప్రజలకు వాస్తవం తెలియజేయడానికి కను విప్పు కార్యక్రమం చేపట్టి వేల్పూర్ వెళుతున్న తనను పోలీసులు లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం తలెత్తుతుందనే అనే పేరుతో వెళ్ళనీవ్వ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తనను ఇలానే నిర్బంధిస్తే ప్రజలకు వాస్తవం ఇలా తెలుస్తుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి నిజామాబాద్ లోని తన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ అధికారం పోయిన నుండి అబద్ధపు మాటలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అధికారం పోగానే మతి స్థిమితం కోల్పోయి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు కేటీఆర్ అబద్ధపు మాటలు మాట్లాడుతున్న విధంగానే జిల్లాలో ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానించే విధంగా తప్పుడు మాటలు మాట్లాడుతూ అబద్ధాలు ప్రజలకు చెప్తున్నాడని, ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కలిగించడానికి తాము వేల్పూర్ గ్రామంలో కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని మానవ మోహన్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నోసార్లు పత్రిక ముఖంగా ప్రశాంత్ రెడ్డికి గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమ పథకాలు చేసిన అవినీతిపై, అదేవిధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పైన చర్చకు రావాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రశాంత్ రెడ్డి రాకపోవడంతో ప్రెస్ క్లబ్ నందు కూడా విలేకరుల ఆధ్వర్యంలో బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని లేఖ ఇచ్చిన కూడా బహిరంగ చర్చకు ప్రశాంత్ రెడ్డి రాలేదని, ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉంటే నిజంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసింది అని భావిస్తుంటే ఎందుకు చర్చకు రావడం లేదని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యంగా గురువారం



వేల్పూర్ గ్రామంలో ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం ఇటీవల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ మండలంలో గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు అండగా ఉంటానని చెప్పి ఉండడం లేదని తప్పుడు మాటలు మాట్లాడడం జరిగిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వివిధ దేశాలలో ఇబ్బందులు పడుతూ మరణిస్తున్న గల్ఫ్ బాధితుల కొరకు ఎన్ఆర్ఐ సెల్ ను ఏర్పాటు చేసి సహాయమందిస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే జిల్లాలో 55 మందికి అదేవిధంగా ప్రశాంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో 18 మందికి కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధిత సహాయం అందించడం జరిగిందని, వీటన్నింటిని ఆధారాలతో ప్రశాంత్ రెడ్డికి చూపించి ఆయన కండ్లు తెరిపించడానికి తాము ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రశాంత్ రెడ్డికి చిత్తశుద్ధి, నీతి నిజాయితీ ఉంటే పది సంవత్సరాలలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పైన ప్రజలకు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడేకాల భూమి, పెంచిన ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగ యువతకు 3000 భ్రుతి అంశాలపై చర్చకు రావాలని మోహన్ రెడ్డి సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, మాజీ కార్పొరేటర్ రోహిత్ ,మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం, జిల్లా ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పంచారెడ్డి చరణ్, దత్తాద్రి, మణికంఠ, హరీష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com